నేడు ఏన్కూరు మండలంలో 'నామా' ప్రచారం

వైరాటౌన్, ఏప్రిల్ 26: ఏన్కూరు మండలం తిమ్మారావుపేట ఎర్రబోడు తండా, రాజలింగాల, రాయమాదారం, బీక్యాతండా, బురదరాఘవాపురం, కోదండరాంపురం, సూర్యతండా, శ్రీరాంపురం, రాంనగర్‌తండా, మూల పోచారం, నెమలిపురం గ్రామాల్లో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యుడు మదన్‌లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు బీఆర్ఎస్ మండలస్థాయి సన్నాహక సమావేశం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 26: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ తమ పార్టీ మండలస్థాయి సన్నాహక సమావేశాన్ని శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబశివరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు.

రాముణ్ని దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి

భద్రాచలం, ఏప్రిల్ 26: భద్రాచలం సీతారామచంద్రస్వామిని శుక్రవారం ఖమ్మం జిల్లా జడ్జి బీఎస్ జగజ్జీవన్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని, అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అర్చకులు అందజేశారు.

నేడు సత్తుపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, ఏప్రిల్ 26: సత్తుపల్లి 11/33 సబ్‌స్టేషన్ పరిధిలో సత్తుపల్లి టౌన్-2 ఫీడర్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల నిమిత్తం కల్పతర్ రోడ్, మహాత్మగాంధీ రోడ్‌లో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శరత్ శుక్రవారం తెలిపారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష 'కీ' విడుదల

కారేపల్లి, ఏప్రిల్ 26: తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10 తరగతుల వరకు ఈ నెల 7న జరిగిన ప్రవేశ పరీక్షల 'కీ'ని శుక్రవారం విడుదల చేసినట్లు కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి జవాబులను ఎంఎస్‌సీ.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు చెప్పారు.

క్లినికల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం: డీఐఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26: ఇంటర్మీడియట్ ఎంఎల్‌టీ ఒకేషనల్ కోర్సులో 2019 సంవత్సరం నుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులు క్లినికల్ శిక్షణ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఐఈవో కె.రవిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన విద్యార్థులు రూ.వెయ్యి ఆసుపత్రి పేరుతో డీడీ చెల్లించాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు బయోడేటాతో రూ.10 పోస్టల్ స్టాంప్స్‌తో కలెక్టరేట్‌లోని డీఐఈవో కార్యాలయంలో మే 10వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.

ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి సన్మానం

వైరా టౌన్, ఏప్రిల్ 26: వైరా లాలాపురరానికి చెందిన షేక్ షహనాజ్ బేగం కారేపల్లిలోని మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ చదువుతూ 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించింది. దీంతో లాలాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు విద్యార్థిని షహనాజ్ బేగాన్ని శుక్రవారం సన్మానించారు.

సాగు భూముల్లో రైల్వేలైన్ వద్దంటూ రైతుల ఆందోళన

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26: తమ సాగు భూముల మీదుగా రైల్వేలైన్ నిర్మించవద్దంటూ బాధిత రైతులు ఖమ్మం - వరంగల్ హైవేపై శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ ప్రాంతం గుండా రైల్వే లైన్ నిర్మించేందుకు అధికారులు మార్కింగ్‌లు చేశారు. దీంతో తమ వ్యవసాయ భూములను రైల్వే లైన్ నిర్మాణం కోసం ఇవ్వబోమంటూ మండలంలోని కొక్కెరేణి, తిరుమలాయపాలెం, చింతపల్లి, జగన్నాథపురం గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు కొక్కెరేణి స్టేజీ - కొండాపురం స్టేజీ మధ్య ఖమ్మం - వరంగల్ హైవేపై ధర్నా నిర్వహించారు.

బావిలో మునిగి యువకుడి మృతి

మరంపల్లి, ఏప్రిల్ 26: స్నేహితుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ఓ యువకుడు ఈత కొట్టేందుకు వెళ్లి బావిలో మునిగి చనిపోయాడు. ఈ ఘటన ఉమ్మడి నల్గొండ జిల్లా మరంపల్లి మండలం అల్లీపురంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన అకిరానందన్ (22) తన స్నేహితులతో కలిసి అల్లీపురంలో తన స్నేహితుడి ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు వచ్చాడు. ఈ క్రమంలో గ్రామ శివారు వ్యవసాయ బావిలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. ఈత కొట్టే క్రమంలో అకిరానందన్ నీట మునిగినట్లు స్నేహితులు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. స్థానికులు ఆ బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. అప్పటి ఆ యువకుడు మృతిచెంది ఉండడంతో మృతదేహాన్ని బయటకు తీశారు.

సింగరేణిలో వైద్యశిబిరం

సత్తుపల్లి, ఏప్రిల్ 26: కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు ఆదేశాల మేరకు సింగరేణి ప్రభావిత గ్రామమైన రేజర్లలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు నర్సింహారావు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాడీశ కృష్ణవేణి, W/o: రామారావు, వయస్సు :** 36 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 2-14, లింగాల గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, లింగాల గ్రామ పంచాయితీ ఏరియాలోని, యర్రబోయినపల్లి రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణం : 246.6 చ॥గ॥ స్థలము లేదా 206.18 చ॥మీ॥ నివేశన స్థలము మరియు దానిలో గల ఇ.నెం. 1-101/1 (Assessment No. 110) నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగ్ వైశాల్యం : 144 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. : 528/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** బాడిశ కృష్ణయ్య గారి ఇల్లు, **ఉత్తరం :** నా స్వంత స్థలము, **దక్షిణం :** బాడిశ నాగేశ్వరరావు గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one **Badugu Naresh,** S/o. Venkateswsarlu, aged 34 years; R/o H.No.3-228/D, Gubbagurthi Village; Konijerla mandal, Khammam district, is creating mortgage against his property shown below as security for the proposed loan If anybody having any objection, they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED RCC
Building with a plinth area of 432.0 Sq.feet & ACC roofed house with a plinth area of 420.0 Sq.feet bearing H.No.4-2, Assessment No.302 along with the house site to an extent of 334.22 Sq.yards, or 279.44 Sq. Meters situated at Gubbagurthi Village: Konijerla mandal, Khammam district., SRO Wyra bounded by: **East:** House of Manda Srinu **West:** Gramapanchayath Road **North:** Vacant Place of Garidepalli Laxmi **South:** House of Thene Seshaiah.

P.GANESH BABU, M.Com. LL.B., Advocate, Kothagudem.
Kothagudem Dt:23-04-2024 Cell : 9849246278

PUBLIC NOTICE

Under the instructions of my client MIS Shriram Finance Ltd. **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one **Pidiyala Veera Prasad,** S/o. Ananda Rao, aged 32 years: Private employee; R/o. Papaigudem Village; Tirumlaipalem mandal, Khammam district, is creating mortgage against his property shown below as security for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED RCC
Building with a plinth area of 485.48 Sq.feet & RCC roof toilets with a plinth area of 37.50Sq.feet bearing H.No.11-2, Assessment No.1122 along with the house site to an extent of 150.00 Sq.yards, or 125.41 Sq. Meters situated at Papaigudem Village; Pindiprolu Grama Panchayath, Tirumlaipalem mandal, Khammam district., SRO Kusumanchi bounded by **East:** Gramapanchayath Road **West:** House of J. Gopaiah **North**: House of Pidiyala Sarvaiah **South:** House of Pidiyala Ayodya.

P.GANESH BABU, M.Com. LL.B., Advocate, Kothagudem.
Kothagudem Dt:23-04-2024 Cell : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

- 'పల్లె పార్కు'లను పక్కనపడేశారు..
- అస్తవ్యస్తంగా, ఆహ్లాదానికి దూరంగా పెనుబల్లి 'పల్లె వనం'
- నాడు రూ.లక్షలు వెచ్చించి, మొక్కలు నాటించి సంరక్షణ..
- నేడు పక్కనపడేసి.. పార్కు పరిరక్షణ మరిచి.. ఉదాసీనత

నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆకులు రాలి అపరిశుభ్రంగా ఉన్న పెనుబల్లి పల్లె ప్రకృతివనం

పార్కుల్లో పూర్వ స్థితి లేదు..

నాటి ప్రభుత్వంలో మేము రూ.లక్షలు వెచ్చించి పల్లె ప్రకృతి వనాలను తీర్చిదిద్దాం. గ్రామస్తులకు అప్పట్లో అవి ఎంతో ఆహ్లాదాన్ని అందించాయి. కానీ ఇప్పుడు ఆ పార్కుల్లో పూర్వ పరిస్థితి కనిపించడం లేదు. పంచాయతీలోని సిబ్బందిలో ఏ ఒక్కరినైనా కేటాయించి రోజూ నీళ్లు పోయించి, శుభ్రం చేయిస్తే పార్కులు పూర్వ వైభవాన్ని పొందుతాయి. దీంతో ప్రజలు ఆహ్లాదం కోసం, ఆరోగ్యం కోసం ఈ పల్లె ప్రకృతి వనాలకు వస్తారు. సాయంత్రం వేళల్లో ఇక్కడ కొద్దిసేపు సేదదీరుతారు.

- తావునాయక్, మాజీ సర్పంచ్, పెనుబల్లి

'ప్రకృతి' లేదు.. పరవశమూ లేదు..

పెనుబల్లి, ఏప్రిల్ 26: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని హితబోధ చేశారు భారత జాతిపిత బాపూ. అదే బాటను అనుసరించిన తెలంగాణ జాతిపతి కేసీఆర్ కూడా.. పల్లెలను ప్రకృతి కేంద్రాలుగా తీర్చిదిద్దారు. అందుకోసమే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన.. రూ.లక్షల నిధులు వెచ్చించి ఊరూరా పల్లె ప్రకృతి కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిల్లో ఔషధ గుణాలున్న మొక్కలు పెంచారు. పండ్లు, పూలు అందించే మొక్కలనూ నాటి పరిక్షించారు. వీటన్నింటికీ మించి పల్లె ప్రజలు ప్రకృతిని ఆస్వాదించేలా ప్రకృతి వనాలను పార్కులుగా తీర్చిదిద్దారు. పల్లెవాసులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని, ఆనందరకమైన ఆహ్లాదాన్ని అందించారు. దీంతో గ్రామీణులు కూడా తమ తమ పల్లెల్లోని పల్లె ప్రకృతి వనాలను ఉదయం, సాయంత్రం వేళల్లో సందర్శించారు. వ్యాయామం కోసం వాకింగ్ చేస్తూ, ఆరోగ్యం కోసం ప్రకృతిని ఆస్వాదిస్తూ గడిపేవారు. కానీ గడిచిన నాలుగున్నర నెలలుగా పల్లె వనాలన్నీ ప్రకృతి విహీనంగా దర్శనమిస్తున్నాయి. నాటి కేసీఆర్ పాలనలో కళకళలాడిన పల్లె ప్రకృతి వనాలన్నీ నేటి కాంగ్రెస్ పాలనలో కళావిహీనమై కన్పిస్తున్నాయి. నాటి ప్రభుత్వం రూ.లక్షల నిధులు వెచ్చించి పల్లె పార్కులను నిర్మిస్తే.. నేటి ప్రభుత్వం ఆ పార్కుల పరిరక్షణను పక్కనపడేసింది. పార్కుల నిర్వహణను పట్టించుకోకపోవడం, మొక్కల సంరక్షణను గాలికి వదిలేయడంతో ఆ వనాలన్నీ నేడు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం, పల్లె వనాలను పట్టించుకోకపోవడం వంటి కారణాలతో పల్లె ప్రజలు కూడా అటువైపు వెళ్లడం లేదు. దీంతో ఇటు ప్రజలకు ఆహ్లాదం అందకపోగా.. ఇటు పార్కుల్లో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి.

ఔషధ గుణాల మొక్కలు తెచ్చి..

గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రకృతి వనాలను పల్లెల్లో విశేష ఆదరణ లభించింది. అప్పటి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని పార్కులను పర్యవేక్షించేవారు. పరిరక్షించేవారు. ఇందు కోసం ఏపీలోని కడియం వంటి సుప్రసిద్ధ నర్సరీలకు వెళ్లి ఔషధ గుణాలున్న అనేక మొక్కలను పెద్ద సంఖ్యలో వాహనాల్లో తెచ్చి నాటేవారు. అవి అద్భుతమైన ఆహ్లాదాన్ని పంచుతుంటే పల్లె ప్రజలు ప్రకృతిలో పరవశించిపోయేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను పక్కనబెట్టింది. ప్రజలను ఆహ్లాదానికి దూరం చేసింది. ఇక గత ప్రభుత్వంలో కడియం వంటి సుప్రసిద్ధ నర్సరీల నుంచి దాల్చినచెక్క, బాధం, అడ్డసారం, అరటి, షుగరాకు, మామిడి, గిన్నె, ఎర్రుమద్ది, మందారం వంటి మొక్కలను తెచ్చిన నాటి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వాటిని నర్సరీల్లో నాటి ప్రతి రోజూ నీళ్లు పోసేవారు. దీంతో అవి ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని అందించేవి. ప్రస్తుత ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి నర్సరీల పర్యవేక్షణ బాధ్యతల నుంచి తప్పించడంతో వాటి పర్యవేక్షణ దెబ్బతిన్నది. దీంతో ప్రస్తుతం అవి కోతులు, పందులు, పశువులకు నిలయాలుగా మారాయి. గత ప్రభుత్వం రూ.లక్షల నిధులు వెచ్చించి తీర్చిదిద్దిన ఈ పార్కులు ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాభవం కోల్పోయాయి.

వినియోగానికి నోచుకోని పెనుబల్లి ప్రకృతివనం

ప్రజల నమ్మకానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన

వేంసూరు బీఆర్ఎస్ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

వేంసూరు, ఏప్రిల్ 26 :: ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే, ప్రజల నమ్మకానికి విరుద్ధమైన పరిపాలన కొనసాగిస్తున్నదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా గెలుపు కోరుతూ మండలంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ఒక మంచి మనిషిని రైతుబిడ్డను స్థానికంగా మన జిల్లా వాసిని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ 10 సంవత్సరాల్లో బ్రాహ్మాండంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రం కనివినీ ఎరుగని విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. డీసీసీబీ మాజీడైరెక్టర్ కూరాకుల నాగభూషణం, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ మారోజు సుమలత, మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వేంసూరు ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, చిత్రంలో నామా

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 1,896 పోలింగ్ కేంద్రాలు
- 16,31,039 మంది ఓటర్లు.. 230 క్రిటికల్ సెంటర్లు..
- 30 నుంచి రెండో విడత ర్యాండమైజేషన్: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్, చిత్రంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 26: లోకసభ సాధారణ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ జి.కోల్టే, పోలీస్ పరిశీలకుడు చరణ్‌జిత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర ఆనంద్‌మిశ్రా, సీపీ సునీల్‌దత్, డీఎఫ్‌వో సిద్దార్థ్ విక్రమ్‌సింగ్‌తో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 1,084 లోకేషన్లలో 1,896 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో మొత్తం 16,31,039 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 7,87,160 మంది పురుషులు, 8,43,749 మంది మహిళలు, 130 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని వివరించారు. గురువారం నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రారంభించినట్లు, 1,01,616 ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటరు స్లిప్పులు కేవలం ఓటర్లకు సమాచారం మాత్రమేనని, పోలింగ్ కేంద్రానికి వచ్చేప్పుడు ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా గుర్తింపు కార్డు వెంట తేవాలని సూచించారు. 103 లోకేషన్లలో 230 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. వందశాతం పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌శాఖవారి సలహాల ప్రకారం అవసరమున్న అన్ని పోలింగ్ కేంద్రాల వెలుపల సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో నిఘాకు 22 ఎఫ్ఎస్టీ, 21 ఎస్ఎస్టీ, 37 ఎంసీసీ టీములు ఏర్పాటు చేసినట్లు, 203మంది సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఏపిక్‌కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు, రెండో ర్యాండమైజేషన్ ఈ నెల 30 నుంచి చేపట్టనున్నట్లు తెలిపారు. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

నిర్ణీత సమయంలోగా పనులు పూర్తిచేయాలి

- మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి
- పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 26: ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి.కోల్టే సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్‌జిత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృందాలు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్‌నాయక్, ఆదర్శ్ సురభి, సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ, ధ్వజస్తంభ ప్రతిష్ఠలు, దేవతల కల్యాణాలు

ఎర్రుపాలెం/ కూసుమంచి/ చింతకాని/ కారేపల్లి, ఏప్రిల్ 26: ఎర్రుపాలెం, కూసుమంచి, చింతకాని మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం వైభవంగా ఆలయ పునఃనిర్మాణ ప్రతిష్ఠాపనలు, ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపనలు జరిగాయి. ఆయా వేడుకలకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, ఈ వేడుకల కోసం గ్రామస్తులందరూ తమ బంధువులను ఇళ్లకు పిలిపించుకోవడంతో ప్రతి ఇంట్లోనూ సందడి వాతావరణం నెలకొంది. అలాగే, కారేపల్లి మండలంలోని పేరుపల్లిలో శ్రీగురవమ్మ తల్లి జాతర మూడు రోజులుగా కొనసాగుతోంది. చివరి రోజు గురువారం రాత్రి గురవమ్మ తల్లి సర్విరెడ్డిల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపారు. కాగా, నాలుగో రోజు శుక్రవారం పూలకప్పెర కార్యక్రమాన్ని నిర్వహించారు.

కారేపల్లి: పేరుపల్లిలో దేవతల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

చింతకానిలో..

ఎర్రుపాలెంలో..

కూసుమంచిలో..

ఇంటింటికీ ఓటర్ స్లిప్పులు: ఆర్డీవో

సత్తుపల్లి/ పెనుబల్లి, ఏప్రిల్ 26: నియోజకవర్గంలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో ఓటరు స్లిప్పులు అందజేస్తున్నామని ఆర్డీవో రాజేందర్ తెలిపారు. సత్తుపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 2,43,420 మంది ఓటర్లకు 294 మంది బీఎల్‌వోలు ఓటర్లకు స్లిప్పులు అందిస్తూ ఓటుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏదో ఒక గుర్తింపు కార్డు తీసుకుని వెళ్లి ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెనుబల్లి మండలంలోనూ బీఎల్‌వోలు శుక్రవారం ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 26: స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి అన్ని మార్గాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నామన్నారు. సరిహద్దుతోపాటు నగరంలో రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం రూ.కోటి నగదు, ఎఫ్ఎస్‌టీ, పోలీస్ అండ్ ఎక్సైజ్‌శాఖ సంయుక్తంగా రూ.46 లక్షల విలువ చేసే మద్యం బాటిల్స్, రూ.11 లక్షల విలువైన గంజాయి సీజ్ చేసినట్లు వివరించారు.

ప్రజల్లో భద్రత పెంచడానికే 'ఫ్లాగ్‌మార్చ్': సీఐ

చింతగుర్తిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

రఘునాథపాలెం, ఏప్రిల్ 26: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ఖమ్మం సీపీ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో 'ఫ్లాగ్‌మార్చ్' నిర్వహిస్తున్నట్లు రఘునాథపాలెం సీఐ శ్రీహరి తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యల్లో భాగంగా శుక్రవారం రఘునాథపాలెం మండలంలోని చింతగుర్తి, ఈర్లపూడి గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు.

ప్రభుత్వ వైద్యుల నూతన కమిటీ ఎన్నిక

బాబూ రత్నాకర్, సైదులు

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 26 : తెలంగాణ ప్రభుత్వ వైద్యుల ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 16న నోటిఫికేషన్ జారీ చేయగా గురువారం రాత్రి పూర్తిస్థాయి కమిటీని అధికారికంగా ప్రకటించారు. జిల్లా ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అధ్యక్షుడిగా పెద్దాసుపత్రి ఎంసీహెచ్ ఇన్‌చార్జ్ డాక్టర్ బాబూ రత్నాకర్, ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు ఎన్నికయ్యారు. వీరితోపాటు కోశాధికారిగా డాక్టర్ కేసగాని రాజశేఖర్‌గౌడ్, జీసీ మెంబర్లుగా డాక్టర్ కృపా ఉషశ్రీ, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ బీ బాలు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రామూ